
**ఈవారం కథ**



# అంతరాత్మ

◆ పాలంకి వెంకటరామచంద్రమూర్తి ◆

**భద్దిరాజు భార్య మరణం నాటికి ఆయనకు ముగ్గురు ఆడసంతానమూ యాభైయేళ్ళ వయసూ ఉన్నాయి.**

ఆయన మళ్ళీ పెళ్ళికి సంతానం కాని వయస్సుకాని అభ్యంతరాలు కాలేదు. ఆయనకు ముప్పై ఎకరాల పొలమూ, మండువా లోగిలీ ఉన్నాయి కనుక పిల్లనిస్తామంటూ చాలా మంది వచ్చారు. ఆ కన్యలలో ఆ పొలాన్నీ ఆస్తినీ దక్కించుకునే అదృష్టం పారిజాతమ్మకు కలిగింది.

పేరు పారిజాతమే ఐనా పారిజాత కుసుమానికుండే ఆకర్షణలేవీ ఆమెలో లేవు. పెళ్లి ఐన వెంటనే కాపురానికొచ్చింది. "తిండి పుష్టి కలగడంతో కండపెరిగి వంకర కాళ్ల తిన్నబడ్డాయి" అన్న సామెత రుజువయింది.

భద్దిరాజు వ్యవసాయంలో దిట్ట. "ఇంటి వ్యవహారాలు చూసుకోడానికి నేనున్నాను. ఆడపిల్లల పెళ్లిళ్ల కట్నాలకని పొలం కొంత తరుగుతుంది. కలుగబోయే సంతానాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ తరుగును భర్తీ చేసుకోవాలి" అన్నదామే. "ఔనౌను" అంటూ ఆయన తరుచూ పొలాలమ్మటే తిరుగుతూ పూర్వంకన్న ఎక్కువ కృషి చేయసాగాడు.

ఆ గ్రామంలోని యువకులు ఇంచుమించు అందరూ ఆమెకు నచ్చారు. ఆమె వాళ్లతో చూపులూ, మాటలూ, కలుపుతూ వచ్చింది కాని ఎవరినీ ఆకర్షించలేకపోయింది. అందువల్ల పారిజాతం కొంత కాలం పతివ్రతగానే ఉండి పోయింది. దేనికైనా కాలం కలిసి రావాలిమరి.

కొంత కాలానికి 'భాస్కరమూర్తి' అనే టీచరు ఆవూరి ఎలిమెంటరీ స్కూలుకి బదిలీ ఐవచ్చాడు.

భాస్కరమూర్తికి ఇరవయ్యేరు, ఇరవైఏడు కంటే ఎక్కువ ఉండవు. అతడు వీధమ్మట తలవంచుకు వెడుతూండగా పారిజాతం గమనించి, "మీరీవూరికి కొత్తగా వచ్చినట్లున్నారు" అని మాట కలిపింది. అతడు కొంచెం బిడియంగా "ఔనండి.వీధి చివర ఇంట్లో అద్దెకు వాటా ఉన్నదని తెలిసి, కనుక్కుందామని వెడుతున్నాను" అన్నాడు.

"ఒక గదీ వసారా సరిపోతాయంటే మాయింట్లో ఉన్నాయి. లోపలకి వచ్చి చూసుకోండి" అందామె.

●●●

**ఆమె వాళ్ళతో చూపులూ, మాటలూ కలుపుతూ వచ్చింది**

●●●

ఆమె చెప్పిన అద్దె తక్కువ. అతని జీతం కూడా తక్కువే. అందుచేత ఆ వాటా అతనికి నచ్చింది.

భాస్కరమూర్తి భార్యపేరు శకుంతల. మూడవ నెల బిడ్డతో ప్రవేశిస్తున్న ఆమెకు పారిజాతం ఎదురు వెళ్లి ఆ శిశువును తన చేతులలోనికి తీసుకుంది. తర్వాత శకుంతల మడిగట్టుకొని వంట ప్రారంభించబోతూండగా, ఒక తపేలా నిండా పెరుగూ, మరో పాత్ర నిండా పాలూ తెచ్చి ఇచ్చింది పారిజాతం. భద్దిరాజు పొలంలో మెరక మీద కాపించిన కూరగాయలను కూడా కొన్ని పంచింది. "ఎందుకండీ ఇవన్నీ?" అని శకుంతల మొహమాటపడగా "ఇంట్లో పుష్కలంగా పాడి ఉంది, పొలంలో బోలెడు కాస్తున్నాయి కూరలు. అన్నీ ఏం చేసుకుంటాం?" అని మరో ముల్లక్కాడ జోడించింది.

భాస్కరమూర్తి "పారిజాతమ్మ పెట్టుగుణం ఉన్న ఇల్లాల"ని మెచ్చుకుంటూ కృతజ్ఞతా భావంతో ఉండిపోయాడే కాని ఆమె అందిస్తూన్న 'సిగ్నల్స్'ను గమనించలేదు. అతని 'ఋష్య శృంగత్వము' ఆమెకు చిరాకూ, నిస్పృహా కలిగించకపోలేదు. ఐనా 'వంటింటి కుందేలు ఎక్కడకు పోతుంద'ని ధైర్యం ఆమెకు




ఉంది. ముహూర్తం ఆసన్నమయ్యేదాకా వేచి ఉండక తప్పదు.

ఒకనాడు రాత్రి భద్రిరాజుగారు భోజనం చేస్తూ "పక్క చేలో ఉన్న ధాన్యం కుప్పని నిన్న రాత్రి ఎవరో దోచుకు పోయారు" అన్నాడు.

"వెళ్లి కావలా కాయకపోతే మనదీ దోచుకుపోతారు" అంది పారిజాతం.

"ఆ మాటా నిజమే" అంటూ ఆయన కర్రా అద్దాల లాంతరూ పుచ్చుకొని పొలం వెళ్లిపోయాడు.

భాస్కరమూర్తి గదిలో ఉక్కగా ఉంది అని ఆ రాత్రి పెరట్లో వేసుకున్నాడు మంచం. భార్యను కూడా పెరటి వసారాలోకి పక్కను తెచ్చుకోమన్నాడు కాని పారిజాతం, "ఊళ్లో దొంగల భయం ఉంది మరిదిగారూ! ఆడవాళ్లం గదుల్లోపల పడుక్కోవడమే మంచిది" అని సలహా చెప్పింది. ఆ సలహా ప్రకారం లోపల గడియ వేసుకుంటూన్న శకుంతలకు ఆమె ఒక విసనకర్ర కూడా ఇచ్చింది.

రాత్రి గడిచినకొద్దీ వాతావరణం చల్లబడింది. గదిలో ఉక్క తగ్గి శకుంతల నిద్రకు వశమయింది. పెరట్లో వీస్తూన్న చల్లగాలి భాస్కరమూర్తి గాఢనిద్రకు అనుకూలించి

ఈవారం కథ

## ఆమెకు దాపరికం లేదు



పూజాభట్ ఏ విషయాన్ని దాచుకోదు. కనిపించిన ప్రతీవారికీ తన విషయాలన్నీ నంబరంగా చెప్పేస్తుంది. ఒకనొక నమయంలో 'బాబీడియోల్'తో తన అఫైర్ తానే ఒప్పుకొందట! తన కొత్త బాయ్‌ఫ్రెండ్‌గా అతనిని అందరికీ పరిచయం చేస్తోందట. ఆ విషయాన్ని నమ్మనివారు వారిద్దరూ ఎక్కడ వున్నా, ఆమె అతని ఒళ్ళో కూర్చువటం చూస్తే తప్పక నమ్ముతారు" అని అంటున్నారు బొంబాయి వ్యక్తులు.

పిమ్మట ఆ నిశ్శబ్ద నిశీధిలో మూర్తికి మరొక శరీరం తగిలినట్టయి, మరుక్షణంలో రెండు చేతులు అతణ్ణి పెనవేసుకున్నాయి. బిగువైన వక్షోజములు అతని రొమ్మును హత్తుకున్నాయి. అత్తరువుల ఘుమఘుమతో, ముద్దుల వర్షంతో మూర్తికి మెలకువ వచ్చి అతడు "మీరా?" అంటూ తత్తరపాటుతో లేవబోయాడు. పారిజాతం "ఉష్" అంటూ అతని పెదవులను తన అధరములతో అదిమి మాటాడకుండా చేసింది. మరుక్షణంలో లుంగీసి తొలగించిన అతని తొడల మధ్య తన హస్తాంగుళులతో మృదువుగా స్పృశిస్తూ, అతని అరచేతులను తన కుచద్వయము మీదకు తెచ్చుకొని అద్దుకుంది. యౌవనంలో ఉన్న ఆ మగాడిని కవ్వించి కార్యోన్ముఖున్ని చేయడానికి ఆమెకెంతోసేపు పట్టలేదు. వివశుడై మగసిరిని తమకంతో చూరగొంటూ ఆ కామిని అతనిని తనలో ఐక్యం చేసుకుంది.... కృతకృత్యయై తృప్తిగా లేచి, కోక కట్టుకొని రవిక తొడుగుకొని సద్దు కాకుండా మెల్లిగా లోపలకు వెళ్లిపోయింది.

★★★

పారిజాతానికి కొడుకు పుట్టాడు. భద్రిరాజు వైభవంగా బారసాల చేసుకొని గ్రామంలో అందరినీ భోజనాలకు పిలిచాడు. వాళ్లు విందుకు విచ్చేసి కడుపునిండా ఆరగించి వెళ్లారు. వెళ్లి వెనకాల నవ్వుకున్నారు.

భద్రిరాజు ఇంట ఆ 'తారా శశాంకం సాగుతూనే ఉంది. ప్రభాకరమూర్తి ఆ పరకీయ అందిస్తూన్న 'పుల్లకూర'ను రుచిమరిగి, అనుకూలుడయ్యాడు. శకుంతలకు తెలిసింది కాని ఆమె ఏం చెయ్యాలో తెలియక భరించింది. కాని భద్రిరాజు గారికి తెలిసిపోతే ఆయన తన మొగుణ్ణి ఎక్కడ చంపివేస్తాడో అన్న భయం క్రమేపీ ఎక్కువై ఆమె భర్తతో "మరో యింటికి మారుదామండీ" అంది. కాని అతడు సహకరించలేదు. ఆ యింట్లో ఉన్న వసతులు మరో చోట లభించవు కదా మరి?

ఆఖరికొక ఆలోచన వచ్చి ఆమె పుట్టింటికి వెళ్లి అన్నగారితో, "మీ బావను మరెక్కడికైనా బదిలీ చేయించాలి. ఆర్డరు వేయించుకొని నీవు వచ్చే వరకూ నేనిక్కడే ఉండిపోతాను" అంది.

పారిజాతం ఏకశయ్యాగతుడైయున్న భాస్కరమూర్తితో "కావలసినప్పుడల్లా నీ పెళ్లానికి నువ్వేమీ లోటు చేయనప్పుడు, ఆమె ఎందుకు వెళ్లింది? మొగుడు పూర్తిగా- తనకే ఉండాలనుకోడం స్వార్థం కదూ? నాకు ఇదే నయంలే! ఆమె తిరిగి వచ్చేదాకా నీవు పూర్తిగా నావాడివే కదా?" అంద మళీ.

★★★

ఒకనాడు భద్రిరాజు భోజనం చేసి పదమూడు మైళ్ల దూరంలో ఉన్న కమలాపురానికి ప్రయాణమయ్యాడు. ఊళ్లో మిత్రుడొకడు దావాలో అతనిని సాక్షిగా వేసుకున్నాడు. ఆ హితురింగుకు హాజరు కావడం కోసం, బళ్ల ఘాటీ దాకా వెళ్లిన భద్రిరాజుకు గుఱ్ఱబ్బండి ఏదీ కనపడలేదు. పైనుండి జట్కా ఏదైనా వస్తే ఆ తరువాత బండిలో వెళ్లవచ్చునని నిరీక్షించాడు కాని లాభంలేక పోయింది. ప్రాణం విసిగి ప్రయాణం మానుకుని ఇంటికి వెళ్లేసరికి పడక గది తలుపు- లోపల గడియవేసి ఉంది. "ఏమేవ్, వినిపించలేదూ? నేనే ప్రయాణం ఆగిపోయింది" అన్నాడు. మరో ఐదు నిముషాలక్కాని పారిజాతం తలుపు తియ్యలేదు. "నిద్రపోతూంటే ఏమిటా పుకేకలు?" అన్నదామె చిరాగ్గా.

"ఏమిటీ ఘుమఘుమ? సెంటు రాసుకున్నావా? మనింట్లో అత్తరు వున్నట్లు నాకు తెలీదే!"

"ఇప్పుడే కొన్నాను. ఎలా ఉంటుందో చూద్దామని రాసుకున్నాను."

"ఏదీ నాక్కూడా కాస్త రాయి, చూస్తాను" అన్నాడాయన.

"నూతి దగ్గిరకెళ్లి కాళ్లూ చేతులూ కడుక్కురండి, రాసుకుందాం" అంది ఆమె.

ఆక్షణంలో మంచంకింద నుండి ఎవరో తుమ్మును అపుకుంటూన్నట్లు వినిపించి భద్రిరాజు వంగి చూశాడు. ఆయన ఆగ్రహాన్ని పట్టలేక "బయటకు రారా లమ్డీకే!" అన్నాడు. భాస్కరం మేష్టారు వెలవెలబోతూ వెలుపలకొచ్చి జారుకోబోతూంటే భద్రిరాజు వెంటాడి కొట్టబోయాడు. పారిజాతం ఉగ్రురాలై కళ్లెర్రజేసి, "అతడి మీద చెయి చేసుకున్నావంటేమాట దక్కదు, జాగ్రత్త!" అంటూ అడ్డు వచ్చింది. భద్రిరాజు రుద్ధ కంఠంతో, "ఇల్లు ఇస్తే ఇలా ద్రోహం తలపెడతావా, రాస్కెల్! వెంటనే ఖాళీ చెయ్యి! బండి తీసుకురా వెళ్ళి!" అన్నాడు భాస్కరంతో.

పారిజాతం "ఎందుకలా అరుస్తూ ఇంటి గుట్టును రట్టు చేసుకుంటావ్? అతణ్ణి ఇంట్లోంచి వెళ్లగొట్టడానికి ప్రయత్నించావంటే అతనితో బాటు నేనూ లేచిపోతాను! అప్పుడు నీకు అపఖ్యాతే కాక వండిపెట్టే దిక్కు కూడా ఉండదు!" అంది.

ఆయనింక నోరెత్తలేదు. కాలం గడిచి గాయం

●●●

**నాకు వయసు మళ్ళిన వాడితో పెళ్ళి చేయడమే పెద్ద అన్యాయం!**

●●●

పూడింది. కొందరు ఎంతటి హాలాహలాన్నైనా జీర్ణించుకోగలరు.

★★★

శకుంతల తనకు సీరియస్‌గా ఉందన్న మిషతో టెలిగ్రాం పంపించి భాస్కరమూర్తిని తన పుట్టింటికి రప్పించుకుంది. అంతకు తొలిరోజునే బదిలీ ఆర్డరు తీసుకొచ్చిన అన్నగారితో ఆమె, "నీవు కేశనపల్లి వెళ్లి మా సామాను తెచ్చిపెట్టు మేం ఇక్కడ నుంచి తిన్నగా బదిలీ ఐన ఆ కొత్త ఊరుకు చేరుకుంటాం" పంపించింది.

తిరిగి వస్తాడనుకున్న భాస్కరమూర్తి రాకపోడంతో పారిజాతమ్మకు అతని సంబంధం తెగిపోయింది. ఐనా ఆమె కొడుకు సారంగపాణీని చూసుకుంటూ, "వీడు స్కూలు మేష్టరు కొడుకు కనుక తెలివైన వాడవుతాడు!" అని సంతోషించేది.

కాలం గడిచింది. కన్నెపిల్లలు పెళ్లిళ్లయి పిల్లల తల్లులయ్యారు. తల్లులు అమ్మమ్మలయ్యారు. వయసు మళ్లిన పారిజాతమ్మ పతివ్రతగా మారింది. ఆ పతి గతించాక వ్రతాలూ నోములూ చేస్తూ వచ్చింది.

సారంగపాణి భద్రిరాజు అనంతరం వ్యవసాయపనులు స్వయంగా చూసుకుంటున్నాడు. ఒకనాడు అతనికీ సరిహద్దు రైతు రాఘవులుకూ తాడిచెట్టు విషయంలో తగాదా వచ్చింది. ఆ తాడి తమదే అని విశ్వసిస్తూ వచ్చిన సారంగపాణికి ఆ చెట్టును రాఘవులు కొట్టించి తీసుకుపోడంతో వల్లమాలిన కోపం వచ్చింది. "నేను లేకుండా చూసి మా తాడిని నరికించి తీసుకుపోతావుట్రా లం... కొడుకా?" అని తిట్టాడు.

ఆ తిట్టుతిన్న రాఘవులు సారంగపాణితో తలపడతాడనుకున్నారు చూస్తూన్న వాళ్లంతా. కాని రాఘవులు తాపీగా నిలదొక్కుకొని, "నువ్వేరా, లం... కొడుకువి! నువ్వు భద్రిరాజుకి పుట్టేవనుకుంటున్నావు కాబోలు.

●●●

## ఆమె రెండూ చేతులు అతనిని పెనవేసుకున్నాయి

●●●

మీ యింట్లో భాస్కరమూర్తి అనే బడిపంతులు అద్దెకు ఉండేవాడు. ఆ స్కూలు మేష్టరి కొడుకువి నీవు! నీ కన్నూ, ముక్కూ అన్నీ ఆయన పోలికలే. కావలిస్తే మీ అమ్మనే అడుగు వెళ్లి!" అన్నాడు.

సారంగపాణి రావడంతోనే పారిజాతమ్మ, "అదేమిరా అలా ఉన్నావ్? ఏం జరిగింది?" అన్నది. అతడు జరిగినదంతా చెప్పి, "నిజమేనా?" అన్నట్లు చూశాడు. ఆవిడ వెలవెలపోయింది. తల్లి నోరు పెగలకపోయేసరికి, "నిజమేనన్నమాట!" అంటూ కుప్పలా కూలిపోయాడు సారంగపాణి. రాఘవులు మళ్లీ కళ్ళెదుట నిలిచి, "లం... కొడుకువి నీవేరా!" అని వేలెట్టి చూపుతూన్నట్లయింది.

పారిజాతమ్మ "కిట్టనివాళ్లు ఏమయినా అంటారు. మనం లక్ష్యపెట్టకూడదు" అని సముదాయించబోయింది. అతడు వినిపించుకోకుండా లేచిపోతూంటే "తిండి తినకుండా ఎక్కడికి పోతున్నావు మళ్లీ?" అన్నదామె. ఎక్కడికి పోతూన్నదీ అతనికే తెలియదు.

వీధిని పడిపోతూన్న సారంగపాణికి రోజూ కనపడుతూన్న వాళ్లే ఎదురయ్యారు. వాళ్లు రోజూలాగే అతణ్ణి పలకరించారు. కాని ఆ పలకరింపులో, "రాఘవుల ఎత్తిపొడుపు స్ఫురిస్తోందతనికి. స్ఫురించడమేమిటి? నగ్న సత్యమది!... భద్రిరాజుగారికెంత అన్యాయం జరిగింది!.... జంతువులకూ మనుష్యులకూ తేడా వివాహమనే బంధంలోనే ఉన్నది. పురుషుడు చచ్చేవరకూ భార్య కోసమూ పిల్లలకోసమూ పాటుపడతాడు. 'వీళ్లు నావాళ్లు' అన్నమమకారంతో ఆర్జిస్తాడు. అతనికి భార్యవల్ల ద్రోహం జరుగకూడదు... సారంగపాణి మనో వీధిలో తల్లి దీనవదనంతో నిలిచి, "నాకు ఆ వయసుమళ్లిన వాడితో పెళ్లి చెయ్యడమే పెద్ద అన్యాయం!" అని సమర్థించుకుంటూన్నట్లు అనిపించింది. "అన్యాయమే కావచ్చు, కాని అన్యాయం జరిగిందంటూ అధర్మానికి దిగరాదు. మూడు ముళ్లూ పడితే చాలని వేయించుకొని ఆయన ఆస్తిని అనుభవిస్తూ మరొకనికి ఒళ్లు అప్పగించడం ఏం ధర్మం? జీవితంలో ప్రతీ వ్యక్తికీ ఏదో అన్యాయం జరుగుతూనే ఉంటుంది. ఆ సాకు చెప్పి దారితప్పితే ఏముందింక?" అనుకున్నాడతడు,

ముందుకు పోతూన్న వాడల్లా ఆతడు తటాలున వెనక్కి తిరిగి ఇంటివైపు వేగంగా అడుగులు వేశాడు. సరాసరి లోనికి వెళ్లి పారిజాతమ్మతో, "నేనింక ఈ ఊళ్లో తలెత్తుకు తిరగలేను... భద్రిరాజు గారి కొడుకును కానప్పుడు ఈ యింటి మీద కాని, ఆయన భూముల మీద కాని నాకు హక్కులేదు" అన్నాడు.

ఆవిడ ఏడుస్తూ, "ఎందుకు లేదు? నిన్ను కాదనగల వారెవరు?" అంది.

"ఎవరా? 'నా అంతరాత్మ' "అంటూ ఆతడింక ఆమె మాటలు వినిపించుకోకుండా వెళ్లిపోయాడు.

●



## 'రాజ్‌కుమార్' ప్రత్యేకత

బాలీవుడ్ ప్రపంచంలో 'రాజ్‌కుమార్'కి ఒక ప్రత్యేకత ఉంది. అతని చిత్రాల స్క్రిప్టులు అతని కోసం ప్రత్యేకంగా ఉర్దూ భాషలో రాసిస్తారు. అతని చిత్రానికి సంబంధించిన తొలి షాటును అతని బూట్ల మీద నుంచి ప్రారంభించటం ఒక ఆనావాయితీగా ఈనాటికీ పాటిస్తారు. 'బేతాజ్ బాద్‌షా'లో అతను నికార్సయిన వెండి పాదరక్షలను ధరించి తన ప్రత్యేకతను నిరూపించుకున్నాడట!